


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
డిసెంబరు 6, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-

# సీఎంగా రేవంత్‌రెడ్డి



- రేపే ప్రమాణం
- అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్
- ఎల్లుండి సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం
- రేవంత్ నివాసం దగ్గర భద్రత పెంపు
- సీఎల్పీ నేతగా రేవంత్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక
- కొత్త సీఎల్పీ నేత ఎంపికపై నిన్న భేటీ జరిగింది: కేసీ వేణుగోపాల్
- కాంగ్రెస్ విజయం అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మూడవ ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్‌రెడ్డి(54) ప్రమాణం చేయబోతున్నారు. సీఎల్పీ నేతగా ఆయన పేరును అధికారికంగా ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ. మంగళవారం సాయంత్రం ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ నిర్ణయం వెల్లడించారు. ఒకవైపు ప్రకటన జరుగుతున్న సమయంలోనే.. రేవంత్‌రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరారు. మరోవైపు జూబ్లీహిల్స్‌లోని రేవంత్ ఇంటి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఎల్లుండి ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా రేవంత్ ప్రమాణం చేయనున్నారు. తెలంగాణ రాజ్‌భవన్ వద్ద నిన్నంతా హైడ్రామా నడిచింది. -



## తెలంగాణలోనూ మిచౌంగ్ దెబ్బ

- తెలంగాణలో రెండ్రోజులు అతి భారీ వర్షాలు
- రాజధాని హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో వర్షం
- వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి
- ప్రొటోకాల్స్‌కు అనుగుణంగా తగు చర్యలు చేపట్టాలి

హైదరాబాద్:

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మిచౌంగ్ ప్రభావంతో తెలంగాణలో అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. తుపాను కదలిక ఆధారంగా తాజాగా ఈ అప్‌డేట్‌ను అందించింది. దీంతో ఉత్తర, దక్షిణ తెలంగాణల్లోని పలు జిల్లాలో రెండ్రోజులపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మిచౌంగ్ తుపాను ప్రభావంతో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. మరోవైపు తెలంగాణలోనూ పలుచోట్ల

## కేసీఆర్.. దారెటు?



- అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగువేసిన తరువాత కేసీఆర్ వెంటనే ఫాం హౌస్‌కు..
- ఈ క్రమంలో ఆయన గత పదేళ్లుగా ప్రగతి భవన్ వేదికగా ప్రజా పాలన నిర్వహణ
- తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ గా మారిందని, ఇప్పుడిక దేశ రాజకీయాల్లోకి వెళ్లి దేశాన్ని బాగు చేద్దామని గతంలో పలుసార్లు బావన
- అయితే కేసీఆర్ ఇప్పుడు తెలంగాణలో కాకుండా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలని అనుకుంటున్నట్లు సమాచారం
- అందుకు ఎంపీగా పోటీ చేసిన జాతీయ రాజకీయాల్లోకి వెళ్లనున్నట్లు బీఆర్ఎస్ వర్గాల వెల్లడి

హైదరాబాద్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందడుగు వేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగు వేసిన తరువాత కేసీఆర్ వెంటనే ఫాం హౌస్ కు వెళ్లిపోయారు. ఈ క్రమంలో ఆయన గత పదేళ్లుగా ప్రగతి భవన్ వేదికగా ప్రజా పాలన నిర్వహించారు. టీఆర్ఎస్ గా ఉన్న పార్టీని బీఆర్ఎస్ గా మార్చారు. తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ గా మారిందని, ఇప్పుడిక దేశ రాజకీయాల్లోకి వెళ్లి దేశాన్ని బాగు చేద్దామని గతంలో పలుసార్లు చెప్పారు. కానీ తెలంగాణలో అధికారం రాకపోయేసరికి ఇప్పుడిక కేసీఆర్ ఏం చేస్తాడు? ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు? అని తెలంగాణ వ్యాప్తంగా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.రాజకీయ జీవితంలో ఇప్పటి వరకు ఓటమెరుగని కేసీఆర్ -



## ఇజ్రాయెల్ సరికొత్త వ్యూహం!

- హమాస్ సొరంగాలకు కృత్రిమ వరద..?
- సొరంగాల్లో నక్కిన హమాస్ దళాలను బయటకు రప్పించడానికి కృత్రిమ వరదను సృష్టించనున్న ఇజ్రాయెల్
- ఇప్పటికే పలు ప్రాంతాలకు సైన్యం నీటి పంపులను తరలిస్తున్నట్లు సమాచారం.

## 26/11 కుట్రదారుడు సాజిద్ మీర్‌పై విష ప్రయోగం!

- అంతచిక్కని మిస్టరీగా ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా(ఎల్ఈటీ) కమాండర్ల మరణాలు
- మరోవైపు తాజాగా మరో ఎల్ఈటీ కమాండర్ సాజిద్ మీర్‌పై విష ప్రయోగం జరిగినట్లు సమాచారం

## 6 గ్యారెంటీల అమలుపై అనుమానాలు?

- త్వరలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరనుంది.
- అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఏయే హామీలు ఇచ్చింది.. ఎలా అమలు చేస్తుంది.. అన్న సర్వత్రా చర్చ
- కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరక ముందే పార్టీ పేర్కొన్న పథకాలపై ప్రచారం షురూ
- తాము అధికారంలోకి వస్తే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపడతామన్న హామీపై నిరుద్యోగుల్లో ఆశలు




హైదరాబాద్

తెలంగాణ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం రావడంతో ఇక సర్కారు కొలువుదీరడమే తరువాయి. సీఎం అభ్యర్థిపై ఇప్పటికే ఆ పార్టీ అధి ష్టానం చర్చలు జరుపుతోంది. త్వరలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఫలితాలు వెలువడి రోజైనా గడవక ముందే

## తెలంగాణ ఫలితాలపై బీజేపీ పోస్టుమార్టం



- పూర్తిస్థాయి నివేదికతో హస్తినకు కిషన్ రెడ్డి
- నివేదికలో ఏముంది ? పార్టీలో హాట్ హాట్ చర్చ
- ఎంపీల అతివిశ్వాసమే కొంపముంచిందా
- గ్రేటర్‌లో చతికిలపడటానికి కార్పోరేటర్లే కారణమా !!

హైదరాబాద్

బీజేపీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సమీక్షకు సిద్ధమైంది. పార్టీలో జరిగిన పరిణామాలు.. సీట్ల కేటాయింపు నుంచి ఫలితాల ప్రకటన వరకు అభ్యర్థుల తీరుపై సమగ్ర నివేదికతో ఢిల్లీకి బయలుదేరారు తెలంగాణ కమలసారథి కిషన్ రెడ్డి, అసలు కాషాయ దళపతి హస్తినకు తీసుకెళ్లిన రిపోర్ట్ లో ఏముంది ? ఎన్నికల్లో పార్టీ వైఫల్యానికి బాధ్యత ఎవరు వహిస్తారు? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ పార్టీ 8 అసెంబ్లీ సీట్లు.. 14 శాతం ఓట్లు సాధించి ఉనికి చాటుకుంది. గత మూడేళ్లుగా బీజేపీ చేసిన పోరాటలకు.. వచ్చిన ఫలితాలకు మధ్య పొంతన



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

వార్త మిర్రర్ మల్లాపూర్ డిసెంబర్ 05 :మల్లాపూర్ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆవుల లక్ష్మి అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా బాధపడుతుంది. దీంతో మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చికిత్స ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 7000 నగదును మంగళవారం అందజేశారు. ఇక్కడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, రీజియన్ కార్యదర్శి రుద్రా రాంప్రసాద్, సభ్యులు ముత్యాల రమేష్, మోర సతీష్, మాజీ ఎంపిటిసి మోరపు గంగరాజము, తదితరులు పాల్గొన్నారు.



## మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల కొప్పుల నరసింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### బిజెపి మన్సూరాబాద్ డివిజన్ సెక్రెటరీ ఆరుట్ల వెంకటేష్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఎల్బీనగర్ మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు మన్సురాబాద్ డివిజన్ సెక్రెటరీ ఆరుట్ల వెంకటేష్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్సూరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్న మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటూ ప్రజాసేవ భాగ్యనగర ప్రజలకు సేవ చేయాలని మరొకసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బిజెపి మనసురాబాద్ డివిజన్ సెక్రెటరీ ఆరుట్ల వెంకటేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో సోమేశ్ గౌడ్ శ్యామ్ సుందర్ రెడ్డి మనసురాబాద్ డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే మల్లారెడ్డిని అభినందించిన కీసర నాయకులు

కీసర,వార్త మిర్రర్,డిసెంబర్05:మేడ్చల్ నియోజక వర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డినీ కీసర బిఆర్ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ తటకం రమేష్ శర్మ ఆలయ పూజారితో కలిసి ఆశీర్వాదంతో పాటు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటిసిలు రమేష్ గుప్త జంగయ్య యాదవ్,కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం రమేష్ శర్మ,కందడి శ్రీకాంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ముత్యం రెడ్డి,రాగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతోపాటు క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్

రాష్ట్రస్థాయి కరాటే పోటీలు ప్రారంభం మిర్యాలగూడ, డిసెంబర్ :- 5 (వార్త మిర్రర్ ) తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలల సమాఖ్య 14 17 సంవత్సరాల బాలబాలికల కరాటే పోటీలు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ప్రారంభం అయ్యాయి. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆర్వి, కర్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి బి బిక్షపతి, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ జి వాసుదేవరావు జ్యోతి ప్రజ్వలన చేసి కరాటే పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి యువతకు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఆడటం అవసరమని క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరిక ధృఢత్వం, మానసిక ఉల్లాసం వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతోపాటు క్రీడలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. కరాటేలు పాల్గొనడం వల్ల వ్యక్తిగత ధైర్యంతో పాటు, శారీరక ధృఢత్వం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తాను కూడా ప్రతిరోజు బ్యాడ్మింటన్, వాలీబాల్ ఆడుతానని అన్నారు. కానీ నేటి యువత ఎక్కువగా సెల్ ఫోన్ లో సమయం గడపడంతో వారిలో ఫిజికల్ ఫిట్నెస్ అనేది ఉండటం లేదని ,కావున ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆటలలో పాల్గొనాలని సూచించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాలబాలికలను పరిచయం చేసుకొని వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కరాటే అసోసియేషన్ కార్యదర్శి దాసోజు శ్రీనివాసచార్యులు, మాజీ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కె నర్సిరెడ్డి, కరాటి క్రీడల అబ్జర్వర్ లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయులు వి రవీందర్, నాగరాజు, ధర్మేందర్ రెడ్డి, శంభు లింగం, వెంకట్ ,శ్రీకాంత్ రెడ్డి ,కర్ణాకర్ రెడ్డి, బాలు ,బ్రహ్మయ్య, దేవేందర్ రెడ్డి, గఫార్, కవిత, శ్రీనివాసరావు, యాదయ్య, కరాటే కూచులు వివిధ జిల్లాల జట్ల మేనేజర్లు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బండారికి అభినందనల వెల్లువ

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్05:ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి నియోజకవర్గ నాయకులు,అభిమానులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.సైనిక్ పూరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వద్దకు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన శాలువాతో సన్మానించి బొకేలు అందజేస్తున్నారు. తన గెలుపు కృచేసిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజానీకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## బహుజన ఉద్యమకారులకు ఇండ్లను నిర్మించి ఇవ్వాలి... డీజేఎస్ అధ్యక్షులు బొజ్జ యాదగిరి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 5 ... అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బహుజన ఉద్యమకారులను గుర్తించి వారికి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని దళిత జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి విజ్ఞప్తి చేశారు. డిజెఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా దళిత జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనడం జరిగిందన్నారు. తనకు ప్రజలు, నాయకులు కార్యకర్తలు మంచి ఆదరణ చూపారని ఇకముందు కూడా మీ సమస్యల కోసం ప్రజాసేవలో ఎల్లప్పుడు ముందు ఉంటానని హామీ నిచ్చారు. ఉప్పల్ నుంచి బండారి లక్ష్మారెడ్డి విజయం సాధించిన ఈసందర్భంగా ఆయన కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డికి కూడా ప్రత్యేక ధన్యవాదలన్నారు.ఎల్లప్పుడూ మంచి సుపరిపాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న తెలంగాణ బహుజన ఉద్యమకారులను గుర్తించి, ఇళ్ల స్థలాల తో పాటు తక్షణమే వారికి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె సంపత్, డీజే కె.వి అధ్యక్షుడు బొజ్జ రమేష్, డీజే ఎస్ కార్యదర్శి బావండ్లపల్లి డీజే ఎస్ బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు ఎద్దునూరి సంపత్,డిజెఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చేర్యాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డికి కేబినేట్లో చోటు ఎమ్మెల్సీ కోటాలో ఛాన్స్ దక్కే అవకాశం



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 6:కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెసు సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డికి కొత్తగా తెలంగాణలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ లో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయిజగిత్యాల నుండి ఎమ్మెల్యే గా పోటీచేసి పరాజయం పొందినప్పటికి ఎమ్మెల్సీ 2025 వరకు పదవీకాలం ఉండడంతో పాటు ప్రతి అంశంలోను పట్టు కలిగి ఉండడంరాజకీయ అనుభవం పార్టీకి ప్రతికూల పరిస్థితుల్లోనూ బి ఆర్ ఎస్ ప్రభంజనం తట్టుకుని2014 లో జగిత్యాల ఎమ్మెల్యే గా ఎన్నికై ఉత్తర తెలంగాణ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠతకు పాటుపడ్డారు గతంలో కేసీఆర్ పై రెండుసార్లు కరీంనగర్ ఎంపీగా కాంగ్రెసు అధిష్టానం ధీటైన అభ్యర్థిగా జీవన్ రెడ్డిని పోటీలో ధీ%శీ%పిందిరెండు సార్లు మంత్రిగా ఆరు సార్లు ఎమ్మెల్యే గా ప్రస్తుతం ఎమ్మెల్సీ గా కొనసాగుతున్న జీవన్ రెడ్డి అవసరాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి మంచి పోర్టుఫోలియో కట్టబెడుతారనే ప్రచారం జరుగుతోందిధర్మపురి చొప్పదండి వేములవాడ ఎమ్మెల్యేలుగా గెలుపొందదానికి జీవన్ రెడ్డి కృషి మారువలేనిదని కార్యకర్తలు నాయకులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు ప్రతిపక్షాలను ఎదుర్కోవడంలో జీవన్ రెడ్డి సరైన నాయకుదన్న పేరుందివీటన్నిటితో పాటు రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ కరీంనగర్ పార్లమెంట్ స్థానాల్లో పార్టీని అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడే సమర్థ నాయకుడని భావించి ఓటమి చెందినప్పటికి ఎమ్మెల్సీ కోటలో జీవన్ రెడ్డికి మంత్రి పదవిలోకి తీసుకుంటారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చజోరుగా సాగుతోంది



## ప్రధానోపాధ్యాయులు దాతగా విద్యార్థులకు క్రీడాదుస్తులు ఇవ్వడం అభినందనీయం

### ఎంపిపి సరళ హనుమంత్ రెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 5:- (వార్త మిర్రర్ )ఘుఘుఘు- ప్రధానోపాధ్యాయులు దాతగా మారి విద్యార్థులకు క్రీడా దుస్తులు బహుకరించడం అభినందనీయమని మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం ప్రాథమిక పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అల్లం అనంతరెడ్డి 15 వేల రూపాయల సొంత ఖర్చులతో క్రీడా దుస్తులు మిర్యాలగూడ ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని అటువంటి అవసరాలను గుర్తించి ప్రధానోపాధ్యాయులు క్రీడా దుస్తులు సమకూర్చడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్, మాజీ ఎంపిపి పేలపోలు తిరుపతమ్మ, ప్రధానోపాధ్యాయులు అల్లం అనంతరెడ్డి, శ్రవణ్ ఆడోతు వెంకన్న, పేలపోలు వెంకటేశ్వర్లు, యాదగిరి పాల్గొన్నారు.



## వీఎన్ వర్ధంతి సందర్భంగా నివాళులు

మిర్యాలగూడ, డిసెంబర్ 5:-( వార్త మిర్రర్) -సిపిఎం నాయకులు కీ.శే మల్లు వెంకట్ నరసింహ రెడ్డి జీవితం ఆదర్శనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్ అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వీఎన్ 19 వర్ధంతి సభ నిర్వహించారు వీఎన్ చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీ నిర్మాణం కోసం విశేష కృషి చేశారన్నారు నిరంతరం ప్రజా జీవితంలో ఉండి పార్టీ బలోపేతం కోసం పాటుపడ్డారన్నారు. పేద ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు రాజీలేని పోరాటాలు చేశారని ఆయన పోరాట స్ఫూర్తితో కార్యకర్తలు భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. ఆయన ఆశయ సాధనకై పాటు పడాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నూకల జగదీశ్ చంద్ర, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, కోడిరెక్క మల్లయ్య, సత్యనారాయణరావు, రామారావు, శ్యాంసుందర్రెడ్డి పాల్గొన్నారు.

## యునైటెడ్మైనారిటీ హుక్కులో సంఘం రాష్ట్ర జిల్లా కార్యవర్గం ఎంపిక



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 6:యునైటెడ్ ముస్లిం మైనార్టీ హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ మరియు రాష్ట్ర స్టేట్ జర్నల్ సెక్రెటరీ షేక్ చాంద్ పాషా మహమ్మద్ ముజాహిద్ ని జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజొద్దిన్ మరియు రాష్ట్ర స్టేట్ జనరల్ సెక్రెటరీ షేక్ చాంద్ పాషా కు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో యునైటెడ్ ముస్లిం మైనారిటీ హక్కుల సంస్థ కు బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అదేవిధంగా జగిత్యాల జిల్లా మైనార్టీ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలియజేశారుఅదేవిధంగా జగిత్యాల్ కోరుట్ల మెట్పల్లి ముస్లింలకు ప్రభుత్వ చేపట్టిన పథకాలు ముస్లింలకు అందలేదు దాని గురించి పోరాడుతామని మహమ్మద్ ముజాహిద్ అన్నారు జగిత్యాల జిల్లా మైనార్టీ రిపోర్టర్లకు డబల్ బెడ్ రూమ్లను పోయిన ప్రభుత్వం ఇవ్వలేదు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మైనార్టీ రిపోర్టర్లకు న్యాయం చేస్తానని చెప్పినారు అదేవిధంగా మైనార్టీ లోన్లు పోయిన ప్రభుత్వం ఇవ్వలేదు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకుపోతానని చెప్పారు జగిత్యాల జిల్లాలో మైనార్టీ ముస్లిం ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఏ సమస్య వచ్చినా యునైటెడ్ ముస్లిం మైనార్టీ హక్కుల సంస్థ 24 గంటలు ఎల్లవేళలా సేవ చేస్తానని మరియు వాళ్ళ హక్కుల కోసం పోరాడతారని తెలియజేశారు. ఈ ఆర్గనైజేషన్లో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ప్రజలుభారీగా చేరాలని మహమ్మద్ ముజాహిద్ మనవి చేశారు



## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్న తరుణంలో పార్టీ మహిళా విభాగం సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 5.. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్న తరుణంలో ఆ పార్టీ మహిళా విభాగం శ్రేణులు సంబరాల్లో మునిగితేలుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమీల బేగం తో పాటు పలువురు మహిళ నాయకులు గాంధీభవన్ వద్ద డోలు కొడుతూ రంగులు చల్లుకుంటూ సంబరాల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా జమీలా బేగం మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని ఆమె పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన కిష్టంపేట నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 5జగిత్యాల ఎమ్మెల్యేగా రెండవసారి ఎన్నికైన డాక్టర్ సంజయ్ కుమార్ ని రాయికల్ మండలం కిష్టంపేట గ్రామ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్ అన్న సైన్యం కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసిన రమేష్ గుప్తా

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్05:మల్కాజ్గిరి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన మర్రి రాజశేఖర్ రెడ్డిని కీసర మాజీ ఎంపిటిసి బిల్దే రమేష్ గుప్తా కలిసి అభినందించారు.ప్రజలకు అందుబాటులో ఉంటే రాజకీయాల్లో రాణించవచ్చని,సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.మేడ్చల్ ఎమ్మెల్యేగా చామకూర మల్లారెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి నాయకుడు,కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.మున్ముందు కూడా పార్టీకి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కీసరగుట్ట భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

## తెలంగాణ బతుకమ్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కందాడి మణిపాల్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిరాష్ట్ర ముఖ్యమంత్రిగా కాబోతున్న పి.సి.సి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బతుకమ్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కందాడి మణిపాల్ రెడ్డి కెసిఆర్ కుటుంబ పాలన నుంచి తెలంగాణ ప్రజలను విముక్తి చేసిన గొప్ప నాయకులు అని కాబోయే సీఎం రేవంత్ రెడ్డిఅడ్వాన్స్ గా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాలనపై అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నానని తెలంగాణ ప్రజలకు “విద్య “వైద్యం”ఉపాధి “ఉద్యోగం”తెలంగాణ ప్రజలకు భరోసా.! కల్పన కోసం కృషి చేయాలని తెలంగాణ రైతన్నల సంక్షేమానికి కట్టుబడాలని మహిళా సంక్షేమానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను ప్రజలకు అమలు చేయాలని రేవంత్ రెడ్డితో తెలిపారు తెలంగాణ బతుకమ్మ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కందాడి మణిపాల్ రెడ్డి

## బీర్ల ఐలయ్య గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## యూత్ కాంగ్రెస్ దుప్పెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పలుసం స్వామి



వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 5యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గత 40 సంవత్సరాల చరిత్రను తిరగరాస్తు 50 వేల భారీ ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.వారికి నా యొక్క హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్సం స్వామిఅన్నారు ,నియోజకవర్గంలో అలుపెరుగని యోధుడిలా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని వారి సాధక బాధలను అర్థం చేసుకున్నందుకు, వారు చేసిన సేవలకు గాను ఆలేరు నియోజకవర్గం ప్రజలు బీర్ల ఐలయ్యకు ఎమ్మెల్యే పదవిని కట్టబెట్టారు,రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలను సాధించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహించాలని కోరారు,కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలందరికీ బీర్ల ఐలయ్య అభిమానులకు,బంధుమిత్రులకి శ్రేయోభిలాషులకి,నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



# రాయికల్లో నేడు అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 5రాయికల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో నేడు బుదవారంస్వామి వారి ఆరట్టు ఉత్సవం నిర్వహిస్తున్నట్లుఅర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ తెలిపారు.ఉదయం 9 గంటలకు ఆలయం నుంచి శోభాయాత్రగా తరలివెల్లి రాయికల్ పెద్ద చెరువులో స్వామివారికి చక్రస్నానం అభిషేకాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు



## జడ్చర్ల ఎమ్మెల్యే గా అనిరుద్ రెడ్డి గెలుపు సందర్భంగా..

## యాదాద్రిలో పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాజాపూర్, మేజర్ న్యూస్ జడ్చర్ల ఎమ్మెల్యేగా జనంపల్లి అనిరుద్ రెడ్డి గెలిచిన సందర్భంగా మంగళవారం యాదాద్రి లోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని రాజపూర్ మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శించుకున్నారు.యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న వారిలో ..కాంగ్రెస్ పార్టీ తిరుమలాపూర్ గ్రామ అధ్యక్షులు కే. సత్యనారాయణ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగం, మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు జి రాజు, రెండవ వార్డ్ సభ్యులు మేకల శ్రీనివాస్, రాజపూర్ మండలం సోషల్ మీడియా ఇన్చార్జి చింతకింది కృష్ణ, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు చరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి. చంద్రయ్య, గోపాల్, యువ నాయకులు ఎండి రహీమద్ బాషా, చుక్క మహేష్, జి.శ్రీనివాసులు, కే.రాధాకృష్ణ గౌడ్, సి. యాదగిరి, పి.మహేష్ చుక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బండారిని అభినందించిన నాగారం మున్సిపల్ చైర్మన్

నాగారం,వార్త మిర్రర్,డిసెంబర్05:ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,గూడూరు ఆంజనేయులు గౌడ్,సుర్వి శ్రీనివాస్ గౌడ్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఉప్పల్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిచినందుకు వారు అభినందించారు.తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# పారిశుద్ధ కార్మికులకు కిట్లను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్05:మీర్పేట్ హెచ్ బీ కాలని డివిజన్ వార్డు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ పంపిణీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మన హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛ నగరంగా చేయడానికి కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు విధి నిర్వహణలో భాగంగా వారి ఆరోగ్య దృష్ట్యా ఈ కిట్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు.కరోనా కష్ట కాలంలో కూడా వీరి పని తీరు అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,పారిశుధ్య కార్మికులు,ఎస్ఎఫ్ఏ లు,జవాన్లతో పాటు స్థానిక నాయకులు బోదాసు రవి,శశి రాజు, నవీన్ గౌడ్,శంకర్,కన్నయ్య,నరేష్,శేఖర్ గౌడ్, నిసార్,అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల ప్రజలందరికీ పోలీసు వారి హెచ్చరిక



వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 5యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజలందరికీ వలిగొండ పోలీసు వారి హెచ్చరిక రాబోయే 48 గంటల లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి అని వాతావరణ శాఖ వారు హెచ్చరించారు కావున వాగులు, చెరువులు,కుంటలు పొంగి పొర్లే ప్రమాదం ఉంది కావున1)ప్రజలు ఎదైనా ప్రయాణాలు (టూర్లు) ముందే అనుకొని ఉంటే అట్టి ప్రయాణాలు 48 గంటలు వాయిదా వేసుకోండి,అత్యవసరం అయితే తప్ప ఇంట్లో నుండి బయటకు రావొద్దు,2)రోడ్ల పై నుండి వరద నీరు వెళ్లే ప్రమాదం ఉంది అలా వరద నీరు ప్రవహిస్తున్నపుడు ప్రజలు ఏమవుతుంది లే అని అట్టి రోడ్లు దాటితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి రోడ్లు దాట రాదు,3) అకస్మాత్తుగా చెరువుల కట్టలు తెగిన నీటి ప్రవాహం పెరిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండండి, ప్రజలు వర్షం వల్ల ఎదైనా సమస్య వస్తే వెంటనే 100 నంబర్ కి కాని,8712662484(ఎస్సై వలిగొండ) నెంబర్ కి కాల్ చేయగలరు.4) ఈ భారీ వర్షాల నేపథ్యంలో మత్యకారులు చేపలు పట్టుటకూ చెరువుల లోకి వెళ్లరాదు.5) చెట్ల కింద,పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు సురక్షిత ప్రాంతాలలో ఉండాలి,అవసరం అయితే పోలీస్ వారు పునరావాసం కల్పించబడును.6)కరెంటు స్తంభాలు ముట్టుకోరాదు.



## విద్యార్థులకు తరగతి వారి కనీస అభ్యసన సామర్థ్యాలు రావాలి

## సీఎంఓ బాలు యాదవ్ బైకని

రాజాపూర్, మేజర్ న్యూస్విద్యార్థులకు తరగతి వారి కనీస అభ్యసన సామర్థ్యాలు వచ్చేలా విద్యా బోధన చేయాలని సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి బాలు యాదవ్ బైకని అన్నారు. మంగళవారం రాజాపూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలు ఫలప్రదంగా నిర్వహించుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, తరగతి గదిలో మొబైల్ ఫోన్లు వాడకూడదని సూచించారు.ప్రతి మూడవ శనివారం నాడు ప్రతి పాఠశాలలో తల్లితండ్రుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖఅధికారి వెంకటయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.



## మొక్కు చెల్లింపు

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు ప్రజల తీర్పు అని తుర్కయంజల్ మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య అన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో మంగళవారం తుర్కయంజాల్ మాసాబ్ చెరువు వద్ద గల కట్ట మైసమ్మ గుడి వద్ద కొశికె ఐలయ్య మొక్కును చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కొశికె ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రజల కష్టాలు తీరిపోతాయని అన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం కృషిచేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## నూతన సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ, డిసెంబర్ 5:-( వార్త మిర్రర్ ) తెలంగాణ నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం డిసిసి అధ్యక్షుడు కె.శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధిష్టానం రేవంత్ రెడ్డి పేరును ఖరారు చేసిన వెంటనే వారు ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలో కష్టపడి అన్ని స్థానాలు కైవసం చేసుకున్నందుకు శంకర్ నాయక్ నాయకులను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు నూకల వేణుగోపాల్రెడ్డి, బి.నరేందర్ గౌడ్, శంకర్రెడ్డి వున్నారు.

# కాప్రా లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్05:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని అధిష్టానం అధికారికంగా కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటించడంతో కాప్రా లో కాంగ్రెస్ నాయకులుసంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ నూతన సీఎంగా రేవంత్ రెడ్డి పేరుని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. తెలంగాణ కాంగ్రెస్ సీఎల్పీ భేటీలో ఇచ్చిన ఏకవాక్యం తీర్మానాన్ని పరిశీలించిన అనంతరం రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా కొనసాగించాలని అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయించారని ప్రకటించారు.రాష్ట్ర ప్రజల అభీష్టం,కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి,బొజ్జ రాఘవరెడ్డి,పెద్ద శ్రీనివాస్ గుప్తా,కాసుల పోచయ్య గౌడ్,పత్తి కుమార్ లు అన్నారు.




## మిచౌంగ్ తుఫానుకు ప్రజలు జాగ్రత్తగాఉండాలి

## మీ బాణాల కవితా నాగరాజ్

## జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్పర్సన్

నడిగూడెం, డిసెంబర్,5(వార్త మిర్రర్ ) నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌ%శీ%గ్ తుఫాను ప్రభావంతో ఈరోజు రేపు, ఎల్లుండి జిల్లాలో ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలు తో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంట్లో నుండి బయటికి రాకూడదని రైతులు వరి కోత చేపట్టడం వంటి వ్యవసాయ పనులను వరి కోత చేపట్టిన రైతులు ధాన్యాన్ని ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రదేశానికి తరలించి, కళ్ళ%శీ%ల్లో ఉన్న వడ్లను టార్పాలిన్ కవర్ తో జాగ్రత్తగా తడవకుండా కప్పుకోవాలని అలాగే కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని ప్రజలు ఈ రెండు రోజులు జాగ్రత్తగా ఉండాలని కోరారు..

## బాస్కెట్ బాల్ అండర్ 14 కెప్టెన్ గా మాసుల శ్రీతేజ్



మెట్ పల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 05:మెట్ పల్లి మండల లోని బండ లింగాపూర్ గ్రామానికి చెందిన మాసుల శ్రీ తేజ్, మాసుల ప్రశాంత్ పారమిత హై స్కూల్ కరీంనగర్ లో చదువుతున్న విద్యార్థికి జగిత్యాల జిల్లా బాస్కెట్ బాల్ అండర్ 14 కెప్టెన్ గా ఎన్నిక కావడం జరిగింది. జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీకి డిసెంబర్ 8న పాల్గొనడం జరుగుతుంది మాసుల శ్రీ తేజ్ కి జిల్లా స్థాయి స్పోర్ట్ అథారిటీ తరఫున శుభాకాంక్షలు తెలపడం జరిగింది



## ముఖ్యమంత్రిగా ఎంపికైన రేవంత్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల్లో తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి విశేష కృషిచేసిన పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని శాసనసభ పక్ష నేతగా ముఖ్యమంత్రిగా ప్రకటించిన ఏఐసీసీ అగ్ర నేతలకు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న రేవంత్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు.ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఆత్మకూరు(ఎం)గ్రామ శాఖ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పోతగాని మల్లేషం గౌడ్, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పీటీసీ కోడిత్యాల నరెందర్ గుప్తా, తిమ్మాపురం గ్రామ కాంగ్రెసు పార్టీ కమిటీ గొడ్డటి ఎల్లయ్య,సర్పంచ్ కోమిరెల్లి రాంరెడ్డి, తుమ్మల సుదర్శన్ రెడ్డి, కోస్న కిష్టయ్య, కోస్న మల్లేశం, తోల్పునూరి అంజయ్య గౌడ్, తుక్కాపురం సర్పంచ్ దయ్యాల రాజు,మోదుగుకుంట సర్పంచ్ మామిడి లలిత మోహన్ రెడ్డి, తదితర మండల, గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హార్ధిక శు భాకాంక్షలు తెలియజేశారు.



## కొరటికల్లో గజ్జెల్లి స్వప్న మృతదేహానికి నివాళులు అర్పించిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర (ఎం)మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన గజ్జెల్లి స్వప్న (25) అనారోగ్యంతో సోమవారం రోజు గాంధీ హాస్పిటల్లో మృతి చెందగా మంగళవారం రోజు మృతురాలి స్వగ్రామమైన కొరటికల్ లో వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్.ఈ కార్యక్రమంలో దాసరి నవీన్ కుమార్, కందుకూరి యాకులు, జిట్ట చింతయ్య, గజ్జెల్లి మహేష్, దాసరి మత్స్యగిరి, గజ్జెల్లి యాదగిరి, కొంపెల్లి నర్సింహ్మా, దాసరి మహేష్, దాసరి నర్సింహ, కందుకూరి నర్సింహ, పందుల నరేష్, బుషి ఆంజనేయులు, మల్లికార్జున్, తదితరులు ఉన్నారు.



## రాయిగిరి మోత్కూర్ రహదారిపై రెండు చోట్లా రోడ్డు ప్రమాదం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ముస్త్యలపల్లి గ్రామ స్టేజి వద్ద రాయిగిరి మోత్కూర్ ప్రధాన రహదారిపై కారు ఢీ కొని వ్యక్తి మృతి. చాడ గ్రామానికి చెందిన పిట్టల చెంద్రయ్యా (36) మృతి. మరియు కొండాపురం స్టేజ్ వద్ద టాటాఏస్, బైక్ ఢీ పంజాల విష్ణు(55) అనే వ్యక్తి మృతి.మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆత్మకూరు(ఎం)మన తెలంగాణ విలేకరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెండెం సత్యపాల్ నేత ఆకాలమృతి



ఆత్మీయ మిత్రుడు,సోదర సమానుడు, యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర( ఎం) మండలం మన తెలంగాణ రిపోర్టర్,నైపుణ్యత కలిగిన ఫోటోగ్రాఫర్,ఆత్మకూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పెండెం సత్యపాల్ నేత మంగళవారం రోజు హైదరాబాద్ ఆసుపత్రిలో అకాల మృతి. వీరి మృతితో పాత్రికేయ మిత్ర బృందానికి తీరనిలోటు. పెండెం సత్యపాల్ నేత ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం, కౌకుంట్ల మదుసూధన్ రెడ్డి, నోముల రవిందర్ రెడ్డి,తిమ్మాపురం బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కోమిరెల్లి నర్సిరెడ్డి,దంతూరి సుమలత శ్రీశైలం గౌడ్, కోల మల్లయ్య గౌడ్, తిమ్మాపురం గ్రామ కారోబార్ కోల మచ్చగిరి తదితరులు తెలియజేసారు.



## ప్రియా స్నేహితుడు ముఖ్యమంత్రి కాబోతున్న సమయంలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న సంకెపల్లి సుధీర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 : కాలం ఎంతటి అద్భుతాలను చేస్తుందో అనడానికి ఈ ఉదాహరణ సరిపోతుంది అనుకుంట ప్రియా స్నేహితుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాబోతున్న సమయంలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న సంకెపల్లి సుధీర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డిలు. చిన్ననాటి మిత్రులు క్లాస్మెంట్స్ ముగ్గురు ఒకే పార్టీలో ముఖ్యమంత్రి స్థాయిలో ఒకరు రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ మిస్ చేసుకున్న పటేల్ రమేష్ రెడ్డి.రేపటి రోజున తెలంగాణ శాసన మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సంకెపల్లి సుదీర్ రెడ్డి. వారితో పాటు ఎమ్మెల్యే వీరేశం, బిర్లా అయిలయ్యలు. టీం రేవంత్ అంటే ఇట్లా ఎప్పుడో మొదలయి ఇప్పటివరకు కొనసాగుతుంది అనుకుంట.

## ముఖ్యమంత్రిగా ఎంపికైన రేవంత్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు




ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల్లో తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి విశేష కృషిచేసిన పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని శాసనసభ పక్ష నేతగా ముఖ్యమంత్రిగా ప్రకటించిన ఏఐసీసీ అగ్ర నేతలకు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న రేవంత్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు.ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఆత్మకూరు(ఎం)గ్రామ శాఖ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పోతగాని మల్లేషం గౌడ్, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పీటీసీ కోడిత్యాల నరెందర్ గుప్తా, తిమ్మాపురం గ్రామ కాంగ్రెసు పార్టీ కమిటీ గొడ్డటి ఎల్లయ్య,సర్పంచ్ కోమిరెల్లి రాంరెడ్డి, తుమ్మల సుదర్శన్ రెడ్డి, కోస్న కిష్టయ్య, కోస్న మల్లేశం, తోల్పునూరి అంజయ్య గౌడ్, తుక్కాపురం సర్పంచ్ దయ్యాల రాజు,మోదుగుకుంట సర్పంచ్ మామిడి లలిత మోహన్ రెడ్డి, తదితర మండల, గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.



## మొక్కు చెల్లించుకున్న పల్లెర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆత్మకూర్ (ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 5 : తెలంగాణ రాష్ట్రంలో మరియు ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన శుభ సందర్భంగా ఆలాగే బీర్ల ఐలయ్య అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు అమ్మవారు శ్రీదుర్గా మాత గుడి దగ్గర 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్న పల్లెర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అభిమానులు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబర్ సోలిపురం నర్సింహారెడ్డి,ముద్దసాని వెంకన్న గౌడ్, లోడి రాజు గౌడ్, గర్షకోట నవీన్ కుమార్, తండ గోపి, బొంగు లింగయ్య, లోడి భాస్కర్ గౌడ్, అజిమ్, రేముడాల మధు, నాగేష్, నవీన్, జావిద్ పాల్గొన్నారు.




## తెలంగాణ గ్రూప్-2 పరీక్ష తేదీలు ప్రకటించిన టీఎస్పీఎస్సీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 : హైదరాబాద్ తెలంగాణ గ్రూప్–2 పరీక్ష షెడ్యూల్ కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గుడ్న్యూస్. జనవరి 6, 7 తేదీల్లో పరీక్ష నిర్వహణకు టీఎస్పీఎస్సీ నిర్ణయించింది.ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలంటూ సోమవారం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు టీఎస్పీఎస్సీ సెక్రటరీ అనిత రామచంద్రన్ లేఖ రాశారు. పరీక్ష నిర్వహణకు సన్నద్ధమవ్వాలని, తగిన ఏర్పాట్లు చేయాలని అందులో పేర్కొన్నారు. కాగా గ్రూప్–2 పరీక్ష ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీకేజీ వ్యవహారం నేపథ్యంలో టీఎస్పీఎస్సీని సమూలంగా ప్రక్షాళన చేయాలంటూ డిమాండ్లు తెరపైకి వచ్చాయి. అయితే ఇందుకు సంబంధించిన చర్యలు తీసుకునేలోపే ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో టీఎస్పీఎస్సీ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో భాగంగా జాబ్ క్యాలెండర్ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అందులో ఏయే తేదీల్లో ఏయే పరీక్షలను నిర్వహించేది పేర్కొంది. మరి ఆ క్యాలెండర్ ప్రకారమే ముందుకెళ్తుందా? ఏమైనా మార్పులు ఉంటాయా? అనేది ఎదురుచూడాల్సి ఉంటుంది.



## కూరెళ్ళలో మృతురాలు మేకల లలిత కుటుంబ సభ్యులకు 5000 రూ,, ల ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేకల లలిత మరణించడం జరిగినది.మృతురాలి కుటుంబానికి సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, రైతు కోఆర్డినేటర్ కొత్తోజు యశ్వంత్ కుమార్, యువజన విభాగం మండల కార్యదర్శి నిమ్మనగోటి గణేష్, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్, నెమ్మాని బిక్షం, భాష బోయిన శంకరయ్య , సుధగాని శ్రీహరి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ 57ఉపకులాల పక్షాన బీర్ల ఐలయ్యకు అభినందనలు తెల్పిన

### రాష్ట్ర కన్వీనర్ పశుపతి పిల్లుట్ల

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన బీర్ల ఐలయ్యకి రాష్ట్ర ఎస్సీ 57 ఉపకులాల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఇంకా ఉన్నత పదవులు నిర్వహించాలని కోరుతూ తన గెలుపు కోసం మద్దతుగా నిలబడిన ఆలేరు నియోజకవర్గం ఎస్సీ ఉపకులాల ప్రజలకు రాష్ట్ర ఉపకులాల కన్వీనర్ పిల్లుట్ల పశుపతి ధన్యవాదములు తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఉన్న చింధు కళాకారులు ప్రాచీన సంప్రదాయ కళలను మరియు వారి కుటుంబాలకు బాసటగా అభివృద్దిలో తోడుగా ఉండి ఈ ఉపకులాల ప్రభుత్వ పథకాలు అందించెలా కృషి చేస్తారు అని భావిస్తూ అదేవిధంగా కళాభవనం నియోజకవర్గంలో ఏర్పాటుతో పాటు బుడిగ జంగాలు, బైండ్ల, డెక్కలి, మొచి,తదితర ప్రజల అభ్యున్నతికై అనేక అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతాము అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చింతల రాజలింగం, కార్యదర్శి మంగేశ్,రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు,గడ్డం శ్రీనివాస్,వెంకటేశ్,ముత్యం తదితరులు పాల్గొన్నారు.



## గుగ్గిళ్ల గ్రామంలో ఇథనాయిల్ ప్యాక్టరీ వద్దు అని గ్రామస్తుల ఆందోళన

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో గ్రీన్ వేస్ బయో ఏనర్జీ ప్రవేట్ లిమిటెడ్ ఇథనాయిల్ ప్యాక్టరీ గుగ్గిళ్ల గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 557,559,561 లో నిర్మిచాలకున్న ప్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని గుగ్గిళ్ల గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు నిరవధిక చేపట్టారు.ఈ ప్యాక్టరీ వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని గ్రామ ప్రజలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలకవర్గం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెసిఆర్ కు సరైన వ్యక్తి రేవంత్ రెడ్డి

## "సీఎం గా రేవంత్ రెడ్డియే సరైన వ్యక్తి"

### "కాదు కూడదు అంటే తప్పదు భారీ మూల్యం"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా ప్రజల్లోకి తీసుకెళ్ళలేక అధికారంలోకి తీసుకురాలేక బోర్లబొక్కల పడ్డ ఉద్దండులు , నేడు తన రాజకీయ చరిష్మాతో తనదైన శైలితో ఏఐసీసీ పెద్దలతో మాజీ మంత్రులు సీనియర్ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రను జనాల్లోకి తీసుకెళ్లడం, సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ గార్లతో 6 గ్యారంటీల డిక్లరేషన్ చేయడం, 63 నియోజకవర్గాలలో 87 ప్రచార సభల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజల్లోకి తీసుకెళ్లి 64 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకొని అధికారం చేపట్టడానికి సిద్దంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికార పీఠాన్ని సీఎంగా రేవంత్ రెడ్డి ఉంటేనే సమర్థవంతమైన పాలన చేస్తాడని గట్టిగా నమ్ముతున్న ప్రజల కార్యకర్తల ఆశలపై నీళ్లు చల్లకుండా సీనియర్ ఎమ్మెల్యేలు పెద్దలు నాయకులు అర్థం చేసుకుని రేవంత్ రెడ్డిని సీఎం గా చేయడానికి సహకరించాలి అని కాంగ్రెస్ పార్టీ అభిమానులుగా విజ్ఞప్తి చేస్తున్నాము.



## నిజమైన ప్రజా నాయకుడు కాలే యాదయ్య: శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ బిసోల్ల సంధ్యారాణి అశోక్ కుమార్

శంకర్‌పల్లి: డిసెంబర్ 05: ( వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలే యాదయ్య మూడవ సారి ఘన విజయం సాధించడం పట్ల శంకర్‌పల్లి పురపాలక సంఘం రెండవ వార్డు కౌన్సిలర్ బిసోల్ల సంధ్యారాణి అశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం చించల్ పేట్ గ్రామం లోని ఎమ్మెల్యే నివాసంలో కౌన్సిలర్ వార్డు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తూ ప్రజల కోసమే జీవిస్తున్న యాదయ్య ను ప్రజలు ఆదరించి మరోసారి గెలిపించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలలో నిరంతరం ఉంటూ వారి ప్రేమ అభిమానాలు చురగొన్న యాదయ్య గెలవడం ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరాభిమానాలను తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటే ప్రజలు ఆదరించి గెలిపిస్తారని యాదయ్య ను చూస్తే అర్థమవుతుందని అన్నారు. యాదయ్య ఆదర్శ నాయకుడు అందరికీ అందుబాటులో ఉండే మంచి నాయకుడని కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నటరాజ్, శ్రీను, పూర్ణ, నిఖిల్, యాది, విష్ణు, రఘు, సుమన్, కిషోర్, చందు ఉన్నారు.

## సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు పెండెం సత్యపాల్ మృతదేహానికి నివాళులు అర్పించిన సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామానికి పెండెం సత్యపాల్ నేత తేదీ:05 –12 – 2023 మంగళవారం రోజున మృతి. మృతుడు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులైనందున సందర్భంగా సిపిఎం మండల శాఖ ప్రగాడ సంతాపం తెలియజేసారు.గత 20 సంవత్సరాల నుండి సిపిఎం అనుబంధ సంస్థగా సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్ గా పనిచేస్తున్న సిఐటియు మండల కార్యదర్శి అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా కమిటీ సభ్యులుగా మండలంలో సిఐటియు ఉద్యమంలో ముందుగా ఒకరుగా అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. సిపిఎం కార్యదర్శి వేముల బిక్షం ఆధ్వరంలో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రచ్చ గోవర్ధన్ ,టి సత్యనారాయణ రెడ్డి తదితరు పాల్గొన్నారు.



## మొక్కు చెల్లించుకున్న శంకర్‌పల్లి బిఆర్ఎస్ నాయకులు

శంకర్‌పల్లి: డిసెంబర్ 05: ( వార్త మిర్రర్ న్యూస్ ): చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య విజయం సాధిస్తే శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుంటామని శంకర్పల్లి మండల మహాలింగాపురం గ్రామానికి చెందిన నాయకులు తెలిపారు. మంగళవారం స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని మండల పార్టీ ఉపాధ్యక్షుడు మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాలే యాదయ్య విజయం సాధించి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల నాయకులు శ్రీశైల మల్లికార్జునిడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగిందని రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో సర్పంచ్ మాణిక్ రెడ్డి, ఎంపీటీసీ యాదగిరి, నాయకులు చంద్రయ్య, గోవింద్ రెడ్డి, మాణిక్యం ఉన్నారు.



## సూర్యపేట ఎమ్మెల్యే మరియు బాన్సువాడ ఎమ్మెల్యేలని కలిసి అభినందనలు తెలియజేసిన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 05 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట శాసనసభ సభ్యులుగా ఎన్నికైన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని మరియు బాన్సువాడ శాసనసభ సభ్యులుగా ఎన్నికైన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిలను కలిసి అభినందనలు తెల్పిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి.



## మహాపరినిర్వాన్ దివస్‌గా బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రధాని డిసెంబర్ 5బాబాసాహెబ్'గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ డిసెంబరు 6, 1956లో కన్నుమూశారు. ఆయన వర్ధంతిని ఏటా 'మహాపరినిర్వాన్ దివస్'గా జరుపుకుంటున్నాం. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబేడ్కర్ చివరి వరకూ పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేడ్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం.ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, జాతీయోద్యంలో దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది, భౌద్ధుడు, తత్వ శాస్త్రవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు, ప్రసంగిడు, రచయిత, అర్ధశాస్త్రవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా అంబేడ్కర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురయి.. పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి శ్రీ బాబాసాహెబ్ అంబేడ్కర్. అంబేడ్కర్ తన జీవితకాలం అణగారివర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారికతకు పాటుపడ్డారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్ధశాస్త్రంలో గౌరవ డాక్టరేట్లు, అలాగే, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో న్యాయ, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల్లో పరిశోధనలు చేశారు. విద్యాభ్యాసం తర్వాత ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, న్యాయవాదిగా ఉన్నారు. తరువాత జాతీయోద్యమంలో భాగస్వామ్యమయ్యారు. స్వాతంత్రం తర్వాత దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేడ్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి బాబాసాహెడ్ అందించిన భావనతో కేంద్ర బ్యాంకు ఏర్పాటయ్యింది. జీవితాంతం అణగారి వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన అంబేడ్కర్.. బౌద్ధుడిగా మారడంతో ఆయన వర్ధంతిని మహాపరినిర్వాణ దివస్‌గా జరుపుకుంటున్నాం.'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ప్రధాన సంస్మరణలో భాగంగా మహాపరినిర్వాన్ దివస్‌ను జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 'బాబా సాహెబ్ అమర్ రహే' అనే ప్రసిద్ధ నినాదం స్ఫూర్తికి అనుగుణంగా అంబేడ్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించేందుకు సంసద్ భవన్, డాక్టర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ బాబాసాహెబ్‌తో అనుబంధం ఉన్న పంచతీర్థ స్థలాలు, అంబవాడే వంటి ఇతర ప్రదేశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.



## ప్రాణం ఉన్నంతవరకు ప్రజల పక్షాన పోరాడుతా

### బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు

### ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దు అండగా ఉంటా

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

దేవరకొండ డిసెంబర్ 05 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య పంక్షన్ హాల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... నా ప్రాణమున్నంత వరకు ప్రజల పక్షాన నిలబడుతానని అన్నారు.ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చాను. వారిని కాపాడడంలో ముందుంటానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దు అండగా ఉంటా అని ఆయన తెలిపారు. రాజకీయంలో గెలుపు, ఓటములు సహజం అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో,పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,వాడిత్య రమేష్ నాయక్,నేనావత్ కిషన్ నాయక్,హన్మంత్ వెంకటేష్ గౌడ్,కంకణాల వెంకట్ రెడ్డి,ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,జడ్పీటీసీ కేతావత్ బాలు,మారుపాకుల సురేష్ గౌడ్,మండల అధ్యక్షులు టి.వి.ఎన్.రెడ్డి,ముత్యాల సర్వయ్య, లోకసాని తిరపతయ్య,రమావత్ దాస్రు నాయక్,రాజినేని వెంకటేశ్వర్ రావు,వెల్లుగురి వల్లపు రెడ్డి,ముచ్చర్ల ఏడుకొండలు,రమావత్ రమేష్ నాయక్,ఉజ్జిని విద్యాసార్ రావు,కేసాని లింగా, మాధవరం శ్రీనివాస్ రావు,మునగాల అంజి రెడ్డి,రేటినేని ముత్యపు రావు,నరేందర్ రావు,తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిఠాయిల పంపిణీ

మందమర్రి డిసెంబర్ 5: వార్త మిర్రర్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ నియంత పాలన పట్ల విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీనీ ఆదరించారని రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాసర్ల శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన హైకోర్టు న్యాయవాది

### లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్.టి.ఐ టి పిసిసి పొన్నం అశోక్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర మూడవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన హైకోర్టు న్యాయవాది లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్.టి. ఐ- టి పి సి సి పొన్నం అశోక్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను అభిమానుల్లో తనదైన శైలితో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి విశేష కృషిచేసిన పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని శాసనసభ పక్ష నేతగా ముఖ్యమంత్రిగా ప్రకటించిన ఏఐసీసీ అగ్ర నేతలకు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ.! కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో బడుగు బలహీన వర్గాలు బలపడతాయని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు కుటుంబ పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని తెలిపారు హైకోర్టు న్యాయవాది పొన్నం అశోక్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే"విద్య"వైద్యం"ప్రజలకున్యాయం"యువతకు ఉపాధి"లభిస్తుందని తెలిపారు మహిళా సంక్షేమానికి రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు హైకోర్టు న్యాయవాది లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్.టి.ఐ- టి పి సి సి పొన్నం అశోక్ గౌడ్

## మిచౌంగ్ తుఫాన్ ఉధృతంగా ఉంది నియోజకవర్గ ప్రజలారా జాగ్రత్తగ ఉండాలి

### ప్రభుత్వ అధికారులారా..అప్రమత్తం కండి..

### పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 05(వార్త మిర్రర్): మిచౌంగ్ తుఫాన్ ఉదృతంగా వస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు పంట నష్టం జరగకుండా తగిన ఏర్పాట్లలో నిమగ్నం కావాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కోరారు ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారులు అందుబాటులో ఉండాలని, నియోజవర్గ స్థాయి అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తుఫాన్ కారణంగా ఎక్కడైనా ఆస్తి నష్టం, పంట నష్టం ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తుఫానుకు సంబంధించిన చర్యలపై ఇప్పటికే కలెక్టర్ తో సహా ఆర్డిఓ, వ్యవసాయ, ఉద్యానవన వాణిజ్య పంటలు, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. ప్రజలు అధైర్య పడవద్దని, అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు బయటకు రావద్దని కోరారు. అత్యవర సేవలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 08744 241950 సంప్రదించాలన్నారు.



## తెలంగాణ రాష్ట్రకాబోయే సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే బాలునాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన నర్ర బాలు

దేవరకొండ డిసెంబర్ 05 వార్త మిర్రర్ :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నేనావత్ బాలునాయకు ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని, వారి ఆదరాభిమానాలు ప్రేమానురాగాలు బాలు నాయక్ పై ఉండాలని టీపీసీసీ సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ నర్ర బాలు అన్నారు.దేవరకొండ ముదిగొండ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిపిసిసి సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ నర్రా బాలు తెలంగాణ రాష్ట్ర కాబోయే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను మంగళవారం ఆయన కలిసి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్రా బాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలో తీసుకువచ్చి అధికారాన్ని కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కోట్లాది ప్రజల ఆదరభిమానాలు చూరగోన్నారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికి ప్రజలు ప్రజా తీర్పునిచ్చారని అన్నారు. అహంకార పూరిత బిఆర్ఎస్ పార్టీ గడిలను బద్దలు కొట్టి ప్రజాస్వామ్య తెలంగాణను తీసుకువచ్చారని ఆయన తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గెలుపు ప్రజా గెలుపుగా భావిస్తున్నామని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నాయకత్వంలో 6 గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి సంతకం చేసి ప్రజలకు ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని అందిస్తున్నారని ఆయన తెలిపారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

మందమర్రి, డిసెంబర్ 05,వార్త మిర్రర్:-రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా టీపీసీసీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించినందున మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయిలు పంచి, సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా మార్కెట్ ప్రాంతంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ని ఎంపిక చేయడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమలరెడ్డి,నల్లాల సన్నీ, పైడిమల్ల నర్సింగ్,పాషా తదితరులు పాల్గొన్నారు.



## క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన

### కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా క్యు న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ సందర్భంగా క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న తో కాసేపు మాట్లాడుతూ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచిన తెలంగాణలో ఏకైక న్యూస్ ఛానల్ మీదేనని కుటుంబ పాలనను వ్యతిరేకిస్తూ.! బిఆర్ఎస్ అవినీతి పరిపాలనను ప్రతిక్షణం ప్రజలకు తెలియపరుస్తూ ప్రజలను చైతన్యపరిచిన ఏకైక న్యూస్ ఛానల్ మీదేనని కొనియాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించడానికి తీన్మార్ మల్లన్న పాత్ర ఎంతో ఉందని తెలిపారు కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



## రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు మైనార్టీ స్కూల్ విద్యార్థి ఎంపిక

నిడమనూరు డిసెంబర్ 05 వార్త మిర్రర్ :: అండర్ 17 రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు నీడమనూరు మండలంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అనుముల బాయ్స్- 1 విద్యార్థి ఎస్కే కే నాఫ్రీద్ ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ పాశం వెంకట్ రెడ్డి తెలిపారు. పిఈటీ ఏ కొటేషన్ ప్రిన్సిపాల్ అభినందించారు అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర స్తాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు మా స్కూలు విద్యార్థి ఎంపిక కావడం చాలా సంతోషకరం అని అన్నారు.వారు రాష్ట్రం స్థాయిలో పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి మాత్రమే స్కూలుకు జిల్లాకు మంచి పేరుంది తీసుకురావాలని జాతీయస్థాయి క్రీడాలకు ఎంపిక కావాలని కోరారు .వారితో పాటు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు

## మార్పు కై సిఐటియును గెలిపించండి ఎస్సీఈయు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్

మందమర్రి, డిసెంబర్ 05,వార్త మిర్రర్:-రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కార్మికులు, ప్రజలు మార్పు కోరుకున్నట్లుగానే సింగరేణి లో సైతం మార్పు కై అనునిత్యం సమస్యలపై పోరాడుతున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)ను ఆదరించి, జరగనున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సూర్యుని గుర్తుకు ఓటు వేసి,సిఐటియు ను గెలిపించాల్సిందిగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ కోరారు. ఏరియాలోని కేకే 5 గని పై యూనియన్ నాయకుడు వడ్లకొండ శివ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సింగరేణిలో గెలిచి యాజమాన్యానికి అనుకూలంగా ఉంటున్న టిబిజికెఎస్, ఏరియాలో గెలిచి ప్రాతినిధ్య సంఘంగా ఉన్న ఏఐటియుసి వలన క్వార్టర్లు లేని కార్మికులకు వచ్చే ఇంటి కిరాయి ఆపిన, ఇట్టి విషయంలో పోరాటం చేసి హెచ్ఆర్ఏ ఇప్పిస్తున్నామని, అక్టింగ్ పదోన్నతులు,అన్ని కేటగిరీ కార్మికులకు సర్ఫేస్ మజ్దూరు, గనులకు వచ్చే రోడ్ల మరమ్మతులు వంటి అనేక కార్మికుల సమస్యలను యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి,పరిష్కరించబడంలో ఇరు సంఘాలు విఫలం అయ్యామని ఆరోపించారు. ప్రాతినిధ్య సంఘంగా గెలిచిన ఏఐటీయూసీ ఏరియాలో టిబిజికెఎస్ కు అనుకూలంగా మారి, రెండు యూనియన్లు కలిసి, కార్మికులను దోచుకున్నారని విమర్శించారు.సిఐటియు గా ఏరియాలో గెలిస్తే సింగరేణి కార్మికుల క్వార్టర్లు కార్మికులకు నిజాయితీగా కేటాయించేలా చేస్తామని తెలిపారు.కార్మికుల ప్రతి సమస్య పై సిఐటియు గా ముందు స్పందిస్తేనే, మిగిలిన సంఘాలు సిఐటియు బాటలో నడుస్తున్నాయని, అన్ని యూనియన్లకు మార్గదర్శకంగా, ఇలాంటి అవినీతికి పాల్పడకుండా, కార్మిక సమస్యలపై నిజాయితీగా పోరాడుతున్నామన్నారు. ఏరియాలో ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతున్న సిఐటియు సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపించడం వలన సర్ఫెస్ లో పని చేసే నాయకులను వారి డెసిగ్నేషన్ ల పనులకు పంపించి, పనిచేసేలా చేస్తామని తెలిపారు.కార్మికుల సొంతింటి కల ను, అలవెన్స్ లపై ఐటి మాఫీ




విషయాలను కార్మికులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ,జరిగిన శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల చేత స్పందించేలా చేయడంలో సిఐటియు ముందున్నదని గుర్తు చేశారు. యువతరంతో ముందుకు వస్తున్న సిఐటియు ను గెలిపిస్తే ఏరియా క్వార్టర్లు, డిప్యూటేషన్ లలో అవినీతి లేకుండా చేస్తామని తెలిపారు.సింగరేణిలోని అన్ని యూనియన్లకు మార్గదర్శకంగా, ఇలాంటి అవినీతికి పాల్పడకుండా, కార్మికుల సమస్యలపై నిజాయితీగా పోరాడుతున్నామని,సింగరేణి లో సిఐటియు ను గెలిపిస్తే అవినీతి లేకుండా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి,ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, గని ఫిట్ కార్యదర్శి సంకె వెంకటేష్,ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, నాయకులు అలవాల సంజీవ్, ఆర్గనైజర్లు దొండ నవీన్, ఆదర్శ్, చైతన్య రెడ్డిలు పాల్గొన్నారు.

# నేనావత్ బాలునాయక్ కు ఓటు వేసి గెలిపించిన దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లోచన్ సింగ్



దేవరకొండ డిసెంబర్ 05 వార్త మిర్రర్ దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించి అసెంబ్లీకి ఎన్నికైన నేనావత్ బాలునాయకు దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పక్షాన దేవరకొండ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు లోచన్ సింగ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం దేవరకొండ నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేనావత్ బాలునయక్ గెలుపుకు కృషిచేసి ఓటు వేసి అత్యధిక మెజార్టీని అందించిన బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు ఉద్యోగస్తులకు దేవరకొండ నియోజకవర్గం అక్కచెల్లెళ్లకు అన్నదమ్ములకు బహుజనులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేనావత్ బాలునాయక్ ను దేవరకొండలో ఎన్నో ఇబ్బందులు గురిచేసిన బెదరకుండా వెనుకడుగు వేయకుండా ప్రజల అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని ప్రచారంలో ముందుకు సాగి ఊరు ఊరు తిరుగుతూ పేద ప్రజల బాధలను తేల్చుకుంటూ తాను ఒక్కడే ప్రజల పక్షాన నిలబడి గెలిచారు. నమ్ముకున్న నాయకులు మోసం చేస్తే గుండె ధైర్యం చేసుకొని దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగిరేసిన బడుగు బలహీన వర్గాల ప్రజల నాయకుడు నేరావత్ బాలు నాయక్ అని అన్నారు.తెలంగాణలో అభివృద్ధి చెయ కుండా ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు తగిన శాస్తి చెప్పారని ఆయన అన్నారు. గడిచిన 10 ఏళ్లలో దేవరకొండ నియోజకవర్గం లో ఎక్కడ అభివృద్ధి చెందలేదని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు దేవరకొండలో అభివృద్ధి కూడా అదేవిధంగా ఉందని దేవరకొండలో లీడర్లు నాయకులు అభివృద్ధి చెందారని దేవరకొండ ఎక్కడ కూడా అభివృద్ధి చెందాలేదని ఆయన అన్నారు. దేవరకొండ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో అధికార యంత్రాంగం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా వివరించిందని ఆరోపించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో పౌరుల హక్కు అన్నారు పౌరులు ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు వీలు లేకుండా అధికార యంత్రం అనేక లోటుపాట్లతో వ్యవహరించిందని అన్నారు ప్రధానంగా 1000 నుంచి 1500 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ బూతులలో కనీస సౌకర్యాలు ఆయన త్రాగునీటి ఏర్పాటు దివాంగులకు ర్యాంపు నిర్మాణం ట్రైర్ సైకిల్లు ఏ లాంటి ఏర్పాటు చేయలేదని ఆయన విమర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ బూత్ కు వచ్చిన ఓటర్లు అసౌకర్యాల మధ్య అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు ఎన్నికల నివారణకు ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన నిధులను పూర్తిగా స్థాయిలో ఖర్చు చేయకుండానే అధికార యంత్రాంగం దుర్వినియోగం చేసిర్రు అని నేనావత్ లోచన్ సింగ్ ఆరోపించారు. అధికార పార్టీకి వతస్తు పలుకుతూ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు వస్తున్నాయని అనే ఉద్దేశంతో ఎన్నికలకు రెండు రోజుల ముందే పోలింగ్ బూత్లలో భద్రత ఏర్పాట్లు చేయకుండా ఒకే ఒక్క పోలీసులను నియమించి నిర్లక్ష్యం చాటుకున్నారని అన్నారు. పదేళ్లపాటు అధికారానికి అరాచకానికి వతస్తు పలికిన అధికారులు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ముందే ఇక్కడి నుండి వెళ్లిపోవడం మంచిదని నేనావత్ లోచెన్ సింగ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మాజీ ఎంపిటిసి వడిత బిక్కు నాయక్ ఉమేష్ చంద్ర రవి తదితరులు పాల్గొన్నారు.



# ఇంకా చల్లారని మణిపూర్

ఘర్షణల సమయంలో తప్ప సాధారణ పరిస్థితుల్లో ఎప్పుడూ వార్తలకెక్కని ఈశాన్య భారతం ఇంకా కుదుటపడలేదని మణిపూర్‌లో సోమవారం రెండు సాయుధ బృందాల మధ్య చోటుచేసుకున్న కాల్పుల ఉదంతం తెలియజెబుతోంది. ఈ కాల్పుల్లో 13 మంది యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఏడునెలల క్రితం అక్కడ మొదలైన తెగల ఘర్షణల్లో ఇంతవరకూ 175 మంది మరణించారని, 50,000 మంది నిరాశ్రయులయ్యారని గణాంకాలు చెబుతున్నాయి. సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆ రాష్ట్రంలో పర్యటించి ఎక్కడెక్కడ మారణకాండ జరిగిందో, తాజా పరిస్థితులు ఎలా వున్నాయో వివరిస్తూ నివేదిక సమర్పించింది. దానిపై సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వానికి పలు ఆదేశాలు కూడా ఇచ్చింది. ఇంతలోనే తాజా ఉదంతం చోటుచేసుకుంది. మే 3 నుంచి వరస బెట్టి జరుగుతున్న దారుణాలు అన్నీ ఇన్నీ కాదు. రాష్ట్రంలో మెజారిటీగా వున్న మెయితీలకూ, కుకీ%--%చిన్‌లకూ మధ్య తలెత్తిన ఘర్షణలు ఏ స్థాయికి చేరాయంటే మహిళలపై గుంపులు దాడిచేసి వారిని వివస్త్రలను చేయటం, నగ్నంగా వూరేగించి అత్యాచారాలకు తెగబడటం యథేచ్ఛగా సాగాయి. ఇక గృహదహనాలు, ఇతర ఆస్తుల ధ్వంసం వంటివి సరేసరి. ఘర్షణల సందర్భంగా పోలీస్ స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై గుంపులు దాడులకు దిగి వేలాది తుపాకులు, రాకెట్ లాంచర్లు, లక్షల తూటాలు అపహరించారు. ఆయుధాలు అప్పగించినవారిపై ఎలాంటి చర్యలూ తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇచ్చినా వీటిల్లో వెనక్కొచ్చినవి స్వల్పం. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు చక్కర్లు కొట్టడం పర్యవసానంగా హింసాత్మక ఘటనలు మొదలుకాగా, అటు తర్వాత జరిగిందంతా ప్రధాన స్రవంతి మీడియా నిర్వాకమని ఎడిటర్స్ గిల్డ్ నిజనిర్ధారణ కమిటీ ఆరోపించింది. అది 'మెయితీ మీడియా'గా మారి పక్షపాతం ప్రదర్శించిందన్నది ఆ కమిటీ అభియోగం. ఆ తర్వాత కమిటీ సభ్యులపై మణిపూర్ సర్కారు కేసులు పెట్టడం, ఆ సభ్యులు సుప్రీంకోర్టును ఆశ్రయించటం వేరే కథ. రాష్ట్రంలోని 90 శాతం ప్రాంతాలు ఇప్పుడు ప్రశాంతంగా వున్నాయని బీరేంద్ర సింగ్ ప్రకటించి నెల్లాళ్లయింది. అయినా అడపా దడపా ఘర్షణల వార్తలు వస్తూనే వున్నాయి. సోమవారం నాటి ఉదంతం ఈమధ్యకాలంలో పెద్దది. మరణించినవారంతా ఎవరో, ఎక్కడివారో అధికారులు ఇంకా తేల్చలేదు. ఘటన జరిగిన ప్రాంతానికి భద్రతా బలగాల శిబిరం 10 కిలోమీటర్ల దూరంలో వున్నదంటే ఇన్ని నెలల మారణకాండ నుంచి ప్రభుత్వం నేర్చుకున్నదేమీ లేదన్నమాట. హింసాత్మక ఘట నల సంఖ్య తగ్గిందని అధికారులు సంబరపడుతూవుండొచ్చు. కానీ కనబడని హింస పీడిస్తూనే వుంది. సమాజం మొత్తం రెండుగా చీలిపోయింది. మెయితీలు, కుకీలు గతంలో మాదిరి స్వేచ్ఛగా సంచరించలేకపోతున్నారు. నెలల తరబడి సాగిన హింస పర్యవసానంగా ఆప్తుల్ని కోల్పోయి, ఎంతో విధ్వంసం చోటుచేసుకుని భవిష్యత్తు అగమ్యగోచరంగా వున్నచోట అంతా బాగున్నదని చెప్పటం పరిహాసాస్పదం అవుతుంది. కుటుంబాల్ని పోషించుకోవటానికీ, చదువుకోవటానికీ, ఇతరేతర వ్యాపకాల కోసం వెళ్లటానికీ స్వేచ్ఛ లేని ప్రశాంతత వల్ల సాధారణ పౌరులకు ఒరిగేదేముంటుంది? ప్రభుత్వ యంత్రాంగం సమగ్రమైన, అత్యవసరమైన చర్యలు తీసుకొనేవరకూ ఇదంతా సాధ్య పడదు. ముఖ్యంగా ఎక్కడికక్కడ రెండు తెగల నుంచి బాధ్యతాయుత వ్యక్తుల్ని గుర్తించి కమిటీలు ఏర్పాటుచేసి సామరస్యత సాధించే దిశగా ప్రయత్నిస్తే వేరుగా వుండేది. ఇంటర్నెట్ సేవలు పునరుద్ధ రించిన 24 గంటల్లోగానే తాజా ఉదంతం చోటుచేసుకోవటం ఆందోళన కలిగించే అంశం. ఏడు నెలల హింసలో ప్రాణాలు కోల్పోయినవారికి సంబంధించిన 88 గుర్తు తెలియని మృతదేహాలు ఏడు నెలలుగా ఇంఫాల్‌లోని రెండు ఆస్పత్రుల శవాల గదుల్లో పడివున్నాయి. రెండు తెగలవారూ భయం భయంగా బతుకుతున్న వర్తమానంలో తమ తమ గ్రామాలొదిలి ఇంఫాల్ వరకూ పోవటం, ఆ మృతదేహాలను గుర్తించటం సాధ్యమేనా? హింస కొనసాగుతున్న కాలంలోనూ, ఆ తర్వాతా తమ వారి జాడ తెలియటం లేదని చెప్పినవారు అనేకులున్నారు. వీరిలో అనేకులు కుకీలు కాగా, మెయితీ తెగకు చెందినవారు కూడా వున్నారు. ఆ మృతదేహాలు కల్లోలం సృష్టించటానికి మయన్మార్ నుంచి వచ్చినవారికి సంబంధించినవేనని అధికారులు చెబుతున్నా అందుకు వారి దగ్గర కచ్చితమైన సాక్ష్యాధారాలు లేవు. ఆదివాసీ నేతల ఫోరం 22 మంది కుకీల జాడ తెలియటం లేదని ఆ మధ్య ప్రకటించింది. గుర్తుతెలియని మృతదేహాల్లో ఇలా అదృశ్యమైనవారివే అధికంగా వుండొచ్చు. ఇక ఎవరి కోసమూ వేచిచూడకుండా ఈ మృతదేహాలను ఖననం చేయాలని సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించటం మణిపూర్‌లో విషాదస్థితికి అద్దం పడుతోంది. ఈపాటికే శాంతి సాధనకు తగిన చర్యలు తీసుకునివుంటే, బాధిత వర్గాల్లో భరోసా కల్పించి నట్టయితే 'గుర్తు తెలియని మృతదేహాల' సమస్య వుండేదే కాదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. హింసాత్మక ఘటనలకు కారకులైనవారినీ, ఇప్పటికీ ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నవారినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటే శాంతియుత పరిస్థితులను ఏర్పర్చటం తేలికవుతుంది. ఈనాటికీ ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించటం లేదని, అది మెయితీల పట్ల మెతగ్గా వుంటున్నదని ఆది వాసీ సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఇలాంటి ఆరోపణలకు తావు లేకుండా చేసినప్పుడే తమ వారి మృత దేహాలను గుర్తించి, సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించటం బాధిత కుటుంబాలకు సాధ్యమవుతుంది. ఆ దిశగా చర్యలు తీసుకోవటం మణిపూర్ సర్కారు బాధ్యత.



# ప్రజా తీర్పును గౌరవిస్తాం

# కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దు

### ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం

### పదవి ఉన్నా లేకున్నా.. మన నాయకుడు సేవలో ముందుంటడు

### కార్యకర్తలు, నాయకులు సంయమనం పాటించాలి..

### డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్లప్రజాస్వామ్య దేశంలో ప్రజల తీర్పే అంతిమమని, ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలన్నాక గెలుపోటములు సహజమని, కార్యకర్తలు నాయకులు ఎవరూ అధైర్య పడవద్దన్నారు. జడ్చర్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అధికార పక్షానికి ఎప్పుడు సహకరిస్తామన్నారు. పదవి ఉన్నా లేకున్నా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, అభివృద్ధి ప్రధాత లక్ష్మారెడ్డి ప్రజలకు సేవ చేసేందుకు ముందు వరుసలో ఉంటారన్నారు. రెండుసార్లు జడ్చర్ల ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని గెలిపించి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని చాలా ఆప్యాయంగా ఆదరించారని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలు నాయకులు సంయమనంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యకర్తల సమావేశంలో జడ్పిటిసి సభ్యులు మోహన్ నాయక్, జడ్చర్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భర్త రామ్మోహన్, భారత రాష్ట్ర సమితి రాజాపూర్ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, రాజాపూర్ ఎంపీపీ సుశీల భర్త రమేష్ నాయక్, రాజాపూర్ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, ఆనంద్ గౌడ్, తిరుమలాపూర్ సర్పంచ్ మహేశ్వరి భర్త మహిపాల్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సీఎం పదవికి అత్యంత సమర్థుడు రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోనెల రమేష్

### సీఎంగా రేవంత్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం



రాజాపూర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పార్టీ హై కమాండ్ ఎంపిక చేయడం హర్షణీయమని రాజపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోనెల రమేష్ పేర్కొన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రజాకర్షణ గల నేత రేవంత్ రెడ్డి అని, అలాంటి నాయకుడికి సీఎం బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ దీర్ఘ దృష్టితో ముందుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ప్రజల యొక్క సంక్షేమం, అభివృద్దే ద్యేయంగా ముందుకు వెళ్తుందని గోనెల రమేష్ పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అన్నీ మండలాలు కొత్త పుంతలో పురోగతినిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి

### తెలంగాణ ప్రజలు ఎంతగానో హర్షించదగ్గ విషయం

### రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య



వార్త మిర్రర్ జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పార్టీ హై కమాండ్ ఎంపిక చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రజాకర్షణ గల నేత రేవంత్ రెడ్డి అని, అలాంటి నాయకుడికి సీఎం బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ దీర్ఘ దృష్టితో ముందుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ప్రజల యొక్క సంక్షేమం, అభివృద్దే ద్యేయంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అన్నీ మండలాలు కొత్త పుంతలో పురోగతినిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఐ న్యూస్ అంజి కోలుకోవాలి

### టీయూడబ్ల్యూజే ఇబ్రహీంపట్నం

### నియోజకవర్గం అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 6 చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ ఐ న్యూస్ లో పనిచేస్తున్నటువంటి అంజికి గుండెపోటు రావడంతో యశోద హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తూ స్టంట్ వేయడం జరిగింది. ఆయన వైద్యం కోసం మరో స్టంట్ వేయాలని డాక్టర్లు తెలిపారు. అంజికి ఆర్థికంగా సహాయం అందించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టి యు డబ్ల్యూ జే 143 అధ్యక్షుడు సూరమోని సత్యనారాయణ తోటి పత్రిక విలేకరులు, అదేవిధంగా ప్రజాప్రతినిదులు, శ్రేయోభిలాషులను, బంధువులను అభ్యర్థించి ఆరోగ్య పరిస్థితి గురించి వివరించారు. వైద్యం కోసం ఆర్థికంగా చేయూత అందించాలని అన్నారు. అనంతరం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంజి కి అందుతున్న వైద్య సేవలపై కుటుంబ సభ్యులను, వైద్యులను క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. అంజి త్వరగా కోలుకోవాలని, ఆ భగవంతుడు అంజికి ఆయురారోగ్యాలు ప్రసాదించి, త్వరగా కోలుకొని మాతో పాటు తన విధులు నిర్వహించాలని ఆయన ఆ దేవదేవుని కోరారు. అదేవిధంగా అంజి తోటి సోదరుడు సాల్వాచారి తను పూజ చేసే దేవాలయంలో హనుమంతునికి ఆత్మీయుడు అంజి త్వరగా కోలుకోవాలని ఆయన పేరు మీద మంగళవారం అభిషేకం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పాత్రికేయ మిత్రులందరికీ తోచిన సహాయం చేసి త్వరగా కోలుకోవాలని జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ, సాక్షి ఛానల్ చెరుకూరి వెంకటేష్ తదితర జర్నలిస్ట్ కుటుంబ సభ్యులు భగవంతుని ప్రార్థించి ఆపరేషన్ కు సహకరించి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. తన స్థోమత తగ్గట్టుగా సహాయ సహకారాలు అందించాలని మరొక్కసారి అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ తెలిపారు.

# ఐపీవోకు మరో రెండు కంపెనీలు రెడీ

క్రియోజెనిక్ ట్యాంకుల తయారీ కంపెనీ ఐనాక్స్ ఇండియా, లగ్జరీ ఫర్నీచర్ కంపెనీ స్టాన్లీ లైఫ్‌స్టైల్స్ పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. ఇందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గతేడాది ఆగస్ట్, సెప్టెంబర్‌లో సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేశాయి. వీటి ప్రకారం ఐనాక్స్ ఇండియా ఐపీవోకింద 2.21 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రస్తుత వాటాదారులు, ప్రమోటర్లు విక్రయానికి ఉంచనున్నారు. వెరసి ఇష్యూ నిధులు ప్రమోటర్లు, వాటాదారులకు చేరనున్నాయి. మూడు దశాబ్దాలుగా ఐనాక్స్ ఇండియా క్రియోజెనిక్ ట్యాంకుల తయారీలో కార్యకలాపాలు కలిగి ఉంది. డిజైన్, ఇంజినీరింగ్, పరికరాల ఇన్‌స్టాలేషన్, క్రియోజెనిక్ సిస్టమ్స్ ఏర్పాటు తదితర సర్వీసులు అందిస్తోంది. లగ్జరీ ఫర్నీచర్‌ను రూపొందిస్తున్న స్టాన్లీ లైఫ్‌స్టైల్స్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ. 200 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనుంది. అంతేకాకుండా మరో 91.33 లక్షల షేర్లను ప్రమోటర్లు, ప్రస్తుత ఇన్వెస్టర్లు, వాటాదారులు విక్రయానికి ఉంచనున్నా రు. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 90 కోట్లు కొత్త స్టోర్ల ఏర్పాటుకు, మరో రూ. 40 కోట్లు యాంకర్ స్టోర్లను తెరిచేందుకు వినియోగించనుంది.



# తగ్గిన డీజిల్ అమ్మకాలు.. కారణం ఇదే..

## రవాణా రంగంలో క్షీణించిన డిమాండ్

## పెట్రోల్ అమ్మకాలు 7.5 శాతం అధికం

డీజిల్ అమ్మకాలు నవంబర్‌లో 7.5 శాతం మేర క్షీణించాయి. క్రితం ఏడాది ఇదే నెలలో ఉన్న 7.33 మిలియన్ టన్నుల నుంచి 6.78 మిలియన్ టన్నుల విక్రయాలకు పరిమితమయ్యాయి. దీపావళి సందర్భంగా కొందరు ట్రక్ డ్రైవర్లు విరామం తీసుకుని, ఇళ్లకు వెళ్లిపోవడం వల్లే ఈ పరిణామం చోటు చేసుకున్నట్టు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నెలలో విక్రయాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయని పేర్కొన్నారు. పెట్రోల్ ఇంధన అమ్మకాల్లో డీజిల్ వాటా 40 శాతం మేర ఉంటుంది. 70 శాతం మేర డీజిల్‌ను రవాణా రంగం వినియోగిస్తుంటుంది. మూడు ప్రభుత్వరంగ ఆయిల్ సంస్థల ద్వారా పెట్రోల్ అమ్మకాలు నవంబర్ నెలలో 7.5 శాతం పెరిగి 2.86 మిలియన్ టన్నులుగా నమోదయ్యాయి. పండుగల సమయంలో వ్యక్తిగత వాహనాల వినియోగం పెరగడం ఇందుకు మద్దతుగా నిలిచింది. డీజిల్ డిమాండ్ నవంబర్ మొదటి 15 రోజుల్లో 12.1 శాతం క్షీణించగా, ఆ తర్వాత తిరిగి కోలుకుంది. అక్టోబర్‌లో మొదటి అర్ధభాగంలో పెట్రోల్ డిమాండ్ 9 శాతం తగ్గగా, అదే కాలంలో డీజిల్ అమ్మకాలు 3.2 శాతం క్షీణించాయి. ఆ తర్వాత దుర్గా పూజ, దసరా నవరాత్రుల సమయంలో డిమాండ్ మళ్లీ పుంజుకోవడం గమనార్హం. ఇక నెలవారీగా చూస్తే, అక్టోబర్ కంటే నవంబర్‌లో డీజిల్ అమ్మకాలు 3.6 శాతం అధికంగా నమోదయ్యాయి. ఏటా వర్షాకాలంలో మూడు నెలల పాటు డీజిల్ అమ్మకాలు క్షీణించడం సాధారణంగా కనిపిస్తుంటుంది. వర్షాకాలం ముగిసిన తర్వాత అమ్మకాలు తిరిగి పుంజుకోవడాన్ని గమనించొచ్చు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌లో 6.7 శాతం, మే నెలలో 9.3 శాతం మేర డీజిల్ అమ్మకాలు పెరిగినట్టు గణాంకాలను పరిశీలిస్తే తెలుస్తుంది.

### ఏటీఎఫ్ అమ్మకాల్లోనూ సానుకూలత

ఇక విమానయాన ఇంధన అమ్మకాలు (ఏటీఎఫ్) నవంబర్ నెలలో 6,20,000 టన్నులుగా ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో విక్రయాలతో పోలిస్తే 6.1 శాతం పెరిగినట్టు తెలుస్తోంది. 2021 నవంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే 31.6 శాతం పెరిగాయి. కరోనా ముందు సంవత్సరం 2019 నవంబర్ నెలలో అమ్మకాలు 6,70,000 టన్నులతో పోలిస్తే ఇప్పటికీ తక్కువగానే ఉన్నాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో ఏటీఎఫ్ అమ్మకాలు 6,11,300 టన్నులుగా ఉన్నాయి. ఎల్‌పీజీ (వంటగ్యాస్) విక్రయాలు క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినప్పుడు 0.9 శాతం తక్కువగా 2.57 మిలియన్ టన్నులుగా నమోదయ్యాయి. అక్టోబర్‌లో నమోదైన 2.52 మిలియన్ టన్నులతో పోలిస్తే 2 శాతం పెరిగాయి.






# కాప్రాలో అడుగడుగునా అక్రమ నిర్మాణాలు

**ఎన్నికల సాకుతో తప్పించుకున్న అధికారులు**

**జిహెచ్ఎంసి ఆదాయానికి లక్షల్లో గండి**

**అక్రమ నిర్మాణాలపై అధికారులు స్పందించేనా**



**కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్05:** కాప్రా సర్కిల్ పరిధిలో అడుగడుగునా అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి.కాప్రా,ఏఎస్ రావు నగర్, చర్లపల్లి,మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్, మల్లాపూర్,నాచారం డివిజన్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాల వల్ల సర్కిల్ కు రావలసిన లక్షల రూపాయలు ఆదాయాన్ని గండి పడుతుంది.కొన్ని ప్రాంతాల్లో సర్కిల్ అధికారులు,సిబ్బంది కనుసనల్లోనే నిర్మాణాలు జరిగినట్లు తెలుస్తోంది.రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సిబ్బంది ఎన్నికల సాకుతో అక్రమ నిర్మాణాలకు ఊతమిచ్చినట్లు సమాచారం. ప్రధాన రహదారుల వెంట షెడ్లు ఏర్పాటు చేసి వ్యాపారాలను నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.ఎన్నికల విధులు ముగిసి సుమారు వారం రోజులు కావస్తున్న అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.విఎల్ టి చెల్లించని ఖాళీ స్థలాలను యజమానులు అద్దెకిస్తూ నెల నెల లక్షల్లో ఆదాయం సంపాదిస్తుంటే, జిహెచ్ఎంసి కి రావలసిన వి ఎల్ టి ని వసూలు చేయకపోగా,అక్రమంగా షెడ్లు వేస్తుంటే చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వివాదాస్పద స్థలాలు,కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో నిర్మాణాలు జరుగుతుంటే ఫిర్యాదులు చేసిన పనులను అడ్డుకోకపోవడం పట్ల అధికారులు,సిబ్బంది పనితీరును శంకిస్తున్నారు.ఇప్పటికైనా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి అక్రమ నిర్మాణాలపై స్పందించి జిహెచ్ఎంసి కి రావాల్సిన ఆదాయంపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి

**తెలంగాణ ప్రజలు ఎంతగానో హర్షించదగ్గ విషయం**

**రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య**

వార్త మిర్రర్ జడ్చర్ల : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పార్టీ హై కమాండ్ ఎంపిక చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రజాకర్షణ గల నేత రేవంత్ రెడ్డి అని, అలాంటి నాయకుడికి సీఎం బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ దీర్ఘ దృష్టితో ముందుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ప్రజల యొక్క సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో కలిసి ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అన్నీ మండలాలు కొత్త పుంతలో పురోగతినిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




# మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు

**ఐఐఎఫ్ఎల్ ట్రెజరీ హెడ్ మోహన్ కుమార్**

హైదరాబాద్, డిసెంబర్ 5: తక్కువ వడ్డీకే మహిళలకు రుణాలు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది దేశంలో అతిపెద్ద నాన్-బ్యాంకింగ్ మైక్రోఫైనాన్స్ కంపెనీల్లో ఒకటైన ఐఐఎఫ్ఎల్. ఈ ఆఫర్ కింద వ్యవసాయ కార్మికులు, కూరగాయలు, పూలు అమ్మేవారు, బట్టలు అమ్మేవారు, టైలర్లతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కార్మికుల కోసం తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వనున్నట్టు కంపెనీ ట్రెజరీ హెడ్ మోహన్ కుమార్ చెప్పారు. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో సంస్థ రూ.233 కోట్ల లాభాన్ని గడించింది.

**వెయ్యి కోట్ల నిధుల సేకరణలో..**

రూ.1,000 కోట్ల నిధుల సేకరణకోసం సెక్యూర్డ్ బాండ్లను జారీ చేయనున్నట్టు ఐఐఎఫ్ఎల్ ప్రకటించింది. వ్యాపార విస్తరణ కోసం అవసరమయ్యే నిధులను సేకరించడానికి బాండ్లను జారీ చేస్తున్నది. ఈ బాండ్లపై 10.50 శాతం వరకు వడ్డీని ఆఫర్ చేస్తున్నది సంస్థ. బాండ్ల జారీతో రూ.200 కోట్లు, గ్రీన్-షో ఆప్షన్ కింద మరో రూ.800 కోట్లు సేకరించాలనుకుంటున్నట్టు మోహన్ కుమార్ తెలిపారు. 24, 36, 60 నెలల కాలపరిమితితో లభించనున్న ఈ బాండ్లను కొనుగోలు చేసిన వారికి వడ్డీని నెలవారి, వార్షికంగా చెల్లింపులు జరపనున్నట్టు తెలిపారు. ఈ బాండ్లు దేశవ్యాప్తంగా ఉన్న 1,500 శాఖల్లో కూడా లభించనున్నాయి.

# ప్రజా తీర్పును గౌరవిస్తాం..!

**కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దు..**

**ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం**

**పదవి ఉన్నా లేకున్నా.. మన నాయకుడు సేవలో ముందుంటడు**

**కార్యకర్తలు, నాయకులు సంయమనం పాటించాలి..**

**డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి**



వార్త మిర్రర్ జడ్చర్ల : ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తీర్పే అంతిమమని, ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలన్నాక గెలుపోటములు సహజమని, కార్యకర్తలు నాయకులు ఎవరూ అధైర్య పడవద్దన్నారు. జడ్చర్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అధికార పక్షానికి ఎప్పుడు సహకరిస్తామన్నారు. పదవి ఉన్నా లేకున్నా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, అభివృద్ధి ప్రధాత లక్ష్మారెడ్డి ప్రజలకు సేవ చేసేందుకు ముందు వరుసలో ఉంటారన్నారు. రెండుసార్లు జడ్చర్ల ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని గెలిపించి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని చాలా ఆప్యాయంగా ఆదరించారని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలు నాయకులు సంయమనంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యకర్తల సమావేశంలో జడ్పీటిసి సభ్యులు మోహన్ నాయక్, జడ్చర్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భర్త రామ్మోహన్, భారత రాష్ట్ర సమితి రాజాపూర్ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, రాజాపూర్ ఎంపీపీ సుశీల భర్త రమేష్ నాయక్, రాజాపూర్ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, ఆనంద్ గౌడ్, తిరుమలాపూర్ సర్పంచ్ మహేశ్వరి భర్త మహిపాల్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఐదేండ్ల రైటాఫ్ 10.57 లక్షల కోట్లు

**బ్యాంకులు రద్దుచేసిన రుణపద్దు**

**అందులో సగం భారీ పరిశ్రమలవే**

**పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం వెల్లడి**




న్యూఢిల్లీ, డిసెంబర్ 5: గడిచిన ఐదు ఆర్థిక సంవత్సరాల్లో దేశీయ బ్యాంకులు రూ.10.57 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి. ఈ మేరకు మంగళవారం పార్లమెంట్‌కు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. కాగా, రైటాఫ్ చేసిన రుణాల్లో రూ.5.52 లక్షల కోట్లు భారీ పరిశ్రమలకు చెందినవేనని రాజ్యసభలో ఓ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కరద్ సమాధానమిచ్చారు. 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వివరాల ప్రకారం దేశంలోనిషెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో (2018-19 నుంచి 2022-23 వరకు) రూ.10.57 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి' అని వివరించారు.

**లక్ష కోట్లకు చేరువలో..**

బ్యాంకులను మోసం చేసి తీసుకున్న రుణాల్లో రూ.93,874 కోట్లను ఈ ఐదేండ్లలో ఆయా బ్యాంకులు రైటాఫ్ చేసినట్టు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అయితే ఎంతకీ వసూలు కాని రుణాలు మొండి బకాయిలు (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)గా మారాయన్న మంత్రి.. వాటి వసూలుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలోనే గడిచిన ఐదేండ్లలో రూ.7.15 లక్షల కోట్లను వసూలు చేశామని పేర్కొన్నారు.

**రూ.15,184 కోట్లు**

మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీసుకున్న చర్యలతో ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఈ నెల 1నాటికి రూ.15,184 కోట్లు వచ్చాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులపై నమోదైన కేసుల్లో వారి ఆస్తులను ఈడీ జప్తు చేసిందని రాజ్యసభకు మంత్రి తెలియజేశారు. ఈ ఏడాది మార్చి ఆఖరు నాటికి 13,978 రుణ ఖాతాలపై రికవరీ కోసం లీగల్ సూట్స్ దాఖలయ్యాయని, ఇందులో 11,483 కేసుల్లో సర్ఫేసీ చట్టం కింద చర్యలు తీసుకున్నామని, 5,674 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని చెప్పారు. ఈ క్రమంలోనే మొత్తం రూ.33,801 కోట్ల రికవరీ జరిగిందన్న మంత్రి.. పీఎంఎల్ఏ కింద రూ.15,186.64 కోట్లు వచ్చాయని, వీటిలో రూ.15,183.77 కోట్లు ప్రభుత్వ బ్యాంకులకు ఇచ్చామని వివరించారు. అలాగే గత రెండు ఆర్థిక సంవత్సరాల నుంచి ఎన్‌పీఏ ఖాతాలు తగ్గుతున్నాయని, 2.19 కోట్ల నుంచి 2.06 కోట్లకు వచ్చాయని చెప్పారు. ఈ ఖాతాల మొత్తం విలువ చూసినా రూ.7.41 లక్షల కోట్ల నుంచి రూ.5.72 లక్షల కోట్లకు తగ్గాయని వివరించారు.



# సినిమా



# ఎంతో హ్యాపీగా ఉంది



రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన 'యానిమల్ చిత్రం ఇప్పుడు దేశాన్ని ఓ ఊపు ఊపుతున్నది. బోల్డ్ అండ్ రష్టిక్ స్టోరీతో వచ్చిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలవగా అన్ని చోట్లా అదిరిపోయే కలెక్షన్లతో దూసుకుపోతున్నది. తెలుగు నాట సినిమాకు మిక్స్‌డ్ టాక్స్ వచ్చినప్పటికీ ఉత్తరాదిన ఈ చిత్రాన్ని ఓ కల్ట్ సినిమాగా పరిగణిస్తున్నారు. ముఖ్యంగా రణబీర్ వన్ మ్యాన్ షోను చూసి ప్రేక్షకులు స్టన్ అయి పోతున్నారు. రణబీర్ జీవితంలో ఈ సినిమా ఓ మైలురాయిగా నిలిచి పోతుందని ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ముఖ్యంగా అలియాభట్ ఈ రోజు కుటుంబంతో కలిసి సినిమా చూసిన అనంతరం సంతోషాన్ని కంట్రోల్ చేసుకోలేక యానిమల్ గురించి ,నటీనటుల గురించి ఓ రేంజ్‌లో పొగడ్తలతో ముంచింది. చిత్రంపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. రణ్‌బీం గురించి మాట్లాడుతూ 'కెమెరా ముందు, వెనకాల ఎంతో ప్రేమ, ఓర్పు కనబరుస్తూ కుటుంబంపై, సినిమాపై అనిర్వచనీయమైన ప్రేమను పంచుతూ నటుడిగా ఇప్పుడు ఇంత పెద్ద స్థాయికి ఎదిగి నీకు పనిపై ఉన్న నిబద్ధత , కష్టపడే తత్వంతో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న మన కూతురికి మంచి లక్ష్యాలు అందిచావ్.. మమ్మల్ని గర్వపడేలా చేశావ్ నీకు అభినందనలు యువార్ మై నాట్ సో లిటిల్ యానిమల్ అంటూ' అభినందనలు తెలిపింది. సందీప్ రెడ్డి గురించి మాట్లాడుతూ నీ లాగా మరొకరుండరు.. సినిమాలోని బీట్స్, చిత్రీకరణ మొత్తం షాకింగ్‌గా, నమ్మలేని విధంగా, ఆశ్చర్యం కలిగించేలా, గూస్‌బంప్స్ తెచ్చేలా విరీ ఇమాజినేసన్ ఉందని కొద్ది రోజుల పాటు ఈ సినిమా హంట్ చేస్తుందంటూ పొగడ్తల వర్షంలో ముంచింది. ఇక ఆ తర్వాత రష్మిక గురించి మాట్లాడుతూ సినిమాలో విరీరు అందంగా, నిజాయితీగా ఉన్నారని తెలిపింది.

# నా కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుంది



హీరో సుధీర్ బాబు నటించిన పాన్ ఇండియా చిత్రం 'హరోం హర'. 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తు న్నారు. ఈ చిత్రంలో మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల తెలుగు, మలయాళం, హిందీ, తమిళం, కన్నడ భాషల్లో విడుదలైన ఈ చిత్ర టీజర్‌కు ట్రిమెండస్ రెస్పాన్స్ వస్తోంది. నేషనల్ వైడ్‌గా వైరల్ అవుతూ టాప్ ట్రెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్ ప్రెస్‌మీట్‌ని గ్రాండ్‌గా నిర్వహించింది. హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ,'ట్రైలర్‌కి మంచి రీచ్, రివ్యూలు వచ్చాయి. సాగర్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. కానీ చేయాలా వద్దా అనే ఆలోచనలో ఉన్నాను. ఎందుకంటే ఈ కథకు న్యాయం చేయాలంటే చాలా బడ్జెట్ అవుతుంది. అయితే నిర్మాత సుమంత్ 'లెక్కలు వేసుకొని చేస్తే కేజీఎఫ్ లాంటి సినిమా వస్తుందా' అని చాలా ధైర్యంగా ముందుకొచ్చారు. ఈ చిత్రం వారికి మంచి రిటర్న్‌తో పాటు రెస్పెక్ట్ తీసుకొస్తుంది. సాగర్ నన్ను చాలా కొత్తగా ప్రెజెంట్ చేశాడు. మంచి ఎమోషన్స్, చాలా హైస్‌తో కమర్షియల్ కంటెంట్ ఉన్న చిత్రమిది. ఇందులో చాలా పవర్‌ఫుల్ పాత్రని పోషించాను. ఈ సినిమా బాక్సాఫీసు వద్ద పెద్ద విజయాన్ని సాధిస్తుంది. నా కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. 'టీజర్‌కి చాలా మంచి స్పందన వచ్చింది. అందరూ ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. ఇది టీం ఎఫర్ట్. ఇది చాలా పెద్ద సినిమా. నా రెండో సినిమాకి ఇంత హై బడ్జెట్ ఇస్తారని ఊహించలేదు. నిర్మాత సుమంత్‌కి థ్యాంక్స్. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ ఈ చిత్రానికి ఒక మెయిన్ పిల్లర్. మంచి సినిమా చేశాం.

# రంగంలోకి కల్యాణ్ రామ్!



కల్యాణ్ రామ్ తన తాజా చిత్రమైన 'డెవిల్' ను ఆడియన్స్ ముందుకు తీసుకుని రావడానికి రెడీ అవుతున్నాడు. నవీన్ మేడారం దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కథానాయికగా మాళవిక నాయర్ అలరించనుంది. ఈ సినిమాలో ఆయన డిఫరెంట్ లుక్ తో కనిపించనున్నాడు. డిఫరెంట్ కంటెంట్ కావడంతో అందరిలో ఆసక్తి ఉంది. ఈ సినిమా విడుదలకి ముస్తాబవుతూ ఉండగానే, ఆ తరువాత ప్రాజెక్టును కల్యాణ్ రామ్ లైన్లో పెట్టినట్టుగా చెబుతున్నారు. ఆయన తన తదుపరి సినిమాను పవన్ సాధినేని దర్శకత్వంలో చేయనున్నట్టుగా సమాచారం. 'ప్రేమ ఇష్క్ కాదల్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న పవన్ సాధినేని, ఆ తరువాత వరుసగా వెబ్ సిరీస్ లు చేస్తూ బిజీగా ఉన్నాడు. మళ్లీ ఇప్పుడు కల్యాణ్ రామ్ సినిమా కోసం రంగంలోకి దిగాడు. కొంతకాలం క్రితమే కథ ఓకే అయినప్పటికీ ముహూర్తం ఇప్పుడు కుదిరిందని టాక్. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన సన్నాహాలు మొదలు కానున్నాయని అంటున్నారు. ఈ సినిమా తరువాత 'బింబిసార 2' ప్రాజెక్టును చేయడానికి కల్యాణ్ రామ్ ఏర్పాట్లు చేసుకుంటున్నాడని చెబుతున్నారు.

# యశ్ సరసన నాయికగా సాయిపల్లవి?

ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేసిన 'కేజీఎఫ్' సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయిపోయాడు యష్. చాప్టర్ 2 విడుదలై ఇప్పటికి ఏడాదిన్నర అవుతుంది. కానీ ఆయన నుంచి ఏ సినిమా గురించి కూడా ఎలాంటి ప్రకటన రాలేదు, కాబట్టి అభిమానులు యష్ 19 గురించి చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కన్నడ పరిశ్రమ నుంచి పాన్ ఇండియా స్టార్ అయిన ఈ నటుడి సినిమా కోసం దేశం మొత్తం సినిమా అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇంతలో, నటుడు యష్19 గురించి ఒక అప్‌డేట్ వచ్చేసింది.

డిసెంబర్ 8వ తేదీ శుక్రవారం ఉదయం 09:55 గంటలకు యష్ 19 టైటిల్‌ను ప్రకటించనున్నట్లు రాకింగ్ స్టార్ తెలియజేశాడు. దీని తరువాత, ఈ చిత్రానికి సంబంధించిన తారాగణం, దర్శకుడు, సాంకేతిక నిపుణుల గురించి చర్చ జరుగుతోంది. దీంతో చాలా మంది నటీనటుల పేర్లు తెరపైకి వచ్చాయి. అందులో యష్ హీరోయిన్‌గా నటి సాయి పల్లవి పేరు ముందు వరుసలో ఉంది. సౌత్ ఇండస్ట్రీలో నేచురల్ బ్యూటీగా గుర్తింపు పొందిన నటి సాయి పల్లవిలో మంత్రముగ్ధులను చేసే డ్యాన్స్‌తో పాటు మంచి యాక్టింగ్ స్కిల్స్ ఉన్నాయి. ఇందులో రణబీర్ కపూర్ రాముడి పాత్రలో కనిపించనున్నాడు. యశ్ రావణుడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనున్నారని సమాచారం. ఈ వార్తను సాయి పల్లవి నిర్ధారించింది కానీ యష్ మాత్రం ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. యష్ 19వ చిత్రం టైటిల్‌ను ఈ డిసెంబర్ 8, శుక్రవారం ఉదయం 09:55 గంటలకు విడుదల చేయనున్నారు.

కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు మలయాళ దర్శకురాలు గీతు మోహన్ దాస్ తెరకెక్కించనున్నట్లు దాదాపు ఖాయమైపోయింది. ఈ చిత్రానికి చరణ్ రాజ్ సంగీతం అందించే అవకాశం ఉంది. గీతు మోహన్ దాస్ హిందీలో అబద్ధాల పాచికలు అనే చిత్రాన్ని 2014లో తెరకెక్కించారు. ఆ చిత్రానికి గాను రెండు జాతీయ అవార్డులు ఆమెకు దక్కాయి. సుమారుగా 50కి పైగా చిత్రాల్లో నటించి మంచి నటిగా కూడా గుర్తింపు పొందారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038